విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 25, జనవరి 2023

ఉక్కు పరిరక్షణకు ప్రాణత్యాగానికైనా సిద్ధం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీనీ ప్రైవేటీకరించాలన్న మోదీ కేంద్ర ప్రభుత్వ విధానాన్ని విరమించుకోవాలని ఆంధ్ర ప్రజల గుండె చప్పుడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అని పరిరక్షణకై ప్రాణ త్యాగానికైనా సిద్ధమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఐ ఏఐటీయుసి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి, కార్యదర్శి ఎం.రమేష్ బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు విద్యార్థులు, ప్రజల బలిదానాలతో రైతుల త్యాగాలతో ప్రజా ప్రతినిధుల రాజీనామాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నేడు అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అమ్మకానికి పెట్టడం దారుణమన్నారు. మోడీ కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించే పద్ధతిలో జగన్ ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర పరిధిలో కీలకంగా ఉండి, లాభాల్లో ఉన్న ఇంత పెద్ద భారీ పరిశ్రమను ఆదానికి అమ్మడానికి సిద్ధమైంటే 25 మంది ఎంపీలు కల్గిన,151 మంది ఎమ్మెల్యేలు ఉన్న జగన్ ప్రభుత్వం మోడీకి, అదానికి ఊడిగం చేసే దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉండడం దుర్మార్గమైన చర్య అన్నారు.. గత రెండు సంవత్సరాలుగా విశాఖ ఉక్కు ప్రవేటీకరణ వద్దు అంటూ కార్మికులు, నిర్వాసితులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నా పాలకులు పెడచెవిన పెట్టడంతో ఆందోళనలను ఉధృతం చేశామన్నారు. ఈ పోరాటంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేలుకోవాలన్నారు

ఆంధ్ర ప్రజల హక్కులను భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈనెల 30న విశాఖలో భారీగా లక్ష మందితో కార్మికుల గర్జన జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్మిక గర్జనకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసనలు దీక్షలు చేపట్టినట్లు వివరించారు. 25వ తేదీన ఆత్మకూరు కలెక్టరేట్ వద్దదీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆస్తులను తెగ నమ్మే బిజెపి మోడీ ప్రైవేటీకరణ విధానాలకు, మద్దతిస్తున్న జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజానీకం సిద్ధం కావాలన్నారు. సీపీఐ మండల నాయకులు ప్రసాద్, ప్రతాప్,యేసేపు కొత్తపల్లి నాయకులు వెంకట శివుడు, ఆత్మకూరు ఏఐటీయూసీ కార్యదర్శి అహమద్ హుస్సేన్,చాంద్ బాషా,జూపాడు బంగ్లా సీపీఐ నాయకులు నరసింహ, శ్రీను,మహిళా సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన బాలికలకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కరాటేక్రీడల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన బాలికలకు సైకిళ్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ పంపిణీ చేశారు. స్థానిక సెవెన్ హిల్స్ హాస్పిటల్ కాంపౌండ్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మారుతికుమార్ ఆర్థిక సహకారంతో జాతీయ బాలికల దినోత్స వం సందర్భంగా టైక్వాండో కరాటేలలో కోచ్ అబ్దుల్ మజీద్ శిక్షణలో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన శివాని, జనని అనే అమ్మాయిలకు 6500 విలువ కలిగిన సైకిళ్ళను బహుమతిగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష , టైక్వాండో కరాటే కోచ్ అబ్దుల్ మజీద్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు.అలాగే క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థినిలను అభినందించారు.

ప్రచారంలో దూసుకు వెళ్తున్న రామ్ గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - నందికొట్కూర్ : మార్చిలో జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో పోటీ చేయుచున్న తెలుగుదేశం బలపరిచిన భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రచారంలో దూసుకెల్లడం జరుగుతుంది. మంగళవారం నందికొట్కూరు పట్టణంలో పలు కాలేజీలలో మరియు సబ్ జైలు ఆవరణంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కుమారుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి తన తండ్రికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కాక్రవాడ చిన్న వెంకట స్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముత్తు, మిడుతూరు మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, వంగాల శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా : పేద ప్రజల సంక్షేమమే సిఎం జగన్ ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ అన్నారు. మంగళవారం జూపాడుబంగ్లా మండలంలోని పోతులపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అంద జేశారు. మూడున్నర సంవత్సర కాలంలో ప్రభుత్వం వారికి మంజూరు చేసిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు. తహసిల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపీడీవో మంజుల వాణి, ఏవో కృష్ణారెడ్డి, ఏపీఎం అంబమ్మ ఏఈలు నాగేంద్ర, బషీర్ ,విద్యుత్ శాఖ ఏఈ రామాచారి, హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, గ్రామ సర్పంచ్ పల్లె లక్ష్మీ దేవమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు శివానందరెడ్డి, దేవసాయం,జంగాల పెద్దన్న,కరుణాకర్ రెడ్డి తుడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, తరిగొప్పుల కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి,రూరల్ సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై వెంకటసుబ్బయ్య, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

పలుచానీ బ్రదర్స్‌కు బెయిల్ మంజూరు

విశాలాంధ్ర -నందికొట్కూరు : నియోజకవర్గ పరిధిలోని పగిడ్యాల మండలం ప్రాత కోట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పలుచాని బ్రదర్స్ అయినా జనార్ధన్ రెడ్డి తన తమ్ముడు టిడిపి మండల కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డినీ గత రెండు రోజుల కిందట ఆదివారం తెల్లవారు జామున ముచ్చుమరి ఎస్సై నాగార్జున గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. అయితే జడ్జి రిమాండ్ విధించి సబ్ జైలుకు పంపించడంతో మంగళవారం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ జడ్జి బెయిల్ మంజూరు చేయడంతో సబ్ జైలు నుంచి పలుచాని బ్రదర్స్ బయటికి రావడం జరిగింది. టిడిపి నాయకులు వారికి పూలమాలతో స్వాగతం పలికారు. తవారు మాట్లా డుతూ గ్రామంలో ప్రజా సమస్యల పై టిడిపి పార్టీ తరఫున నిరంతరం అధికార పక్షాన్ని నిలదీస్తున్నందుకు అధికార పార్టీ ప్రోద్భలంతో ఎస్సై నాగార్జున టిడిపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం జరుగుతుందని ఈ అక్రమ అరెస్టు లకు భయపడే ప్రసక్తే లేదని మండలంలో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.

జాబ్ మేళాకు స్పందన

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల మహిళా సమాఖ్య, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, డి అర్ డి ఏ, సీడాప్ ల ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కియా, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, డిఆర్ డిఏ, సీడాప్ ల ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 50 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా ఇందులో 19 మందిని ఎంపిక చేసినట్లు వెలుగు ఏపీఎం నాగమ్మ తెలిపారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, డిప్లమా ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులను ఉద్యోగాల్లో తీసుకున్నారని ఆమె తెలిపారు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో మొట్టమొదటిసారిగా జరిగిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు నాగరాజు, రమేష్,మస్తానమ్మ దిల్షాద్,షాహిదా,కియా హెచ్ఆర్ వినోద్,ఏపీ ఎస్ఎస్డిసి కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రెడ్డి,ప్లేస్మెంట్ అధికారి సుబ్బన్న, డిఆర్డిఏ సీడాప్ డైరెక్ట్ ప్లేస్మెంట్ అధికారి అన్సర్ భాష, జాబ్స్ కోఆర్డినేటర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

NANDYAL MUNICIPALITY
e-procurement Tender Notice
No.46/2022-23/GGMP/E1,Dt.23-01-2023
గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో రూ. 80.00 లక్షలతో 7 పనులు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును వివరములకు నుండి e.procurement.gov.in పొందగలరు
Sd/-C. Ravi Chandra Reddy,
Commissioner, Nandyal Municipality

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - నంద్యాల : ఆడపిల్లల చదువును మధ్యలో మాన్పించి వేయకుండా నిరంతరాయంగా విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలిక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాబున్నీసా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి, డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ బాలికలు అన్ని రకాల పబ్లిక్ పరీక్షలు, పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకులతో ఉత్తీర్ణత సాధిస్తున్నారని, ఈ మేరకు ఆడపిల్లల చదువును మధ్యలో మాన్పించి వేయకుండా నిరంతరాయంగా కొనసాగించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఖజానా శాఖ డీడి లక్ష్మీదేవి, సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ప్రసాద్, ఆచార్య ఎన్జీరంగా సైంటిస్ట్ డాక్టర్ రామకృష్ణ, వరల్డ్ విజన్, సోషల్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ దినోత్సవ చెస్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా మంగళవారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో కర్నూలు, నంద్యాల జిల్లాల స్థాయి ఓపెన్ చెస్ చాంపియన్షిప్ పోటీలు నిర్వహించడం జరిగింది. నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు, ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, జిల్లా క్రీడాధికారి నరసింహరాజు, రామకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ వాణి పాల్గొని పోటీలు ప్రారంభించారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో తరచూ చదరంగం పోటీలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, ఇదేవిధంగా చెస్ పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారులలో నిరంతరం సాధన చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఇమామ్ హుస్సేన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.దాదాపు 200 మంది పైగా క్రీడాకారులు వివిధ వయసు కేటగిరీలో చెస్ పోటీల్లో పాల్గొన్నారు.

ఆర్బీకేలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పాణ్యం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమం కోసం ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఒక రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలను సబ్సిడీపై అందజేయ డం జరుగుతుంది.ఆర్బికేల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని బలపనూరులో గల రైతు భరోసా కేంద్రంను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు గుణకర్ రెడ్డి,అలీ ఖాన్,గణేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలో భాగంగా పలు రికార్డులను,ఎరువుల స్టాక్ పాయింట్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతులకు ఆర్బికే ద్వారా అందిస్తున్న సేవలను రికార్డుల రూపంలో ఎప్పటికప్పుడు భద్రంగా ఉంచుకోవాల న్నారు. రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ అధికారులు రైతుల సంక్షేమం కోసం పారదర్శకంగా నిజాయితీతో విధులు నిర్వహించాల న్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జయప్రకాశ్ రెడ్డి, ఎంపీఈఓ భవాని, వీఏఏ వినయ్ పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల రిహార్సల్స్ పరిశీలన

విశాలాంధ్ర - నంద్యాల : గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల కొరకు నిర్వహించే పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి పరిశీలించారు.ఆర్ఐ సుధాకర్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దకు చేరుకున్నారు. ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్.సి.సి, స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని, గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచిం చారు. జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ రమణ, ఎఆర్ అదనపు ఎస్పీ చంద్రబాబు,ఎఆర్‌డిఎస్‌పిసంకురయ్య,ఆర్ఐపోతలరాజు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి విశాలాంధ్ర

విశాలాంధ్ర - వెలుగోడు : ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిజాలను, నిర్భయంగా వ్రాసే పత్రిక విశాలాంధ్ర అని ఎంపిపి లాలం రమేష్, వైస్ ఎంపిపి శంకర్ నాయక్, హౌసింగ్ ఏఇ శ్రీనివాసులు, మహా త్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ మల్లికార్జున అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం విశా లాంధ్ర 2023 క్యాలెండర్ విలేకరి రఘు రాముడు ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం ద్వారా ప్రభుత్వా నికి తెలియ జేస్తూ పరిష్కారం దిశగా విశాలాంధ్ర కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జెడ్పిటిసి తనయుడు షంషీర్ ఆలీ, ఎన్ఎండి ఆరిఫ్, నాగేశ్వరరావు యాదవ్,పేపర్ ఏజెంట్ శివుడు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-చాగలమర్రి : పట్టణానికి చెందిన క్రీడా కారులు బాష, సర్దార్ బాషాలు జాతీయస్థాయి హ్యాండ్బాల్ పోటీ లకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు దాదాపీర్ తెలియ జేశారు.వారు మాట్లాడుతూ చాగలమర్రికి చెందిన క్రీడాకారులు ఈనెల 4 నుంచి 6వరకు కృష్ణా జిల్లా. గన్నవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరచి నంద్యాల జిల్లా జట్టును ద్వితీయ స్థానంలో నిలిపారన్నారు. వీరి ప్రతిభను గుర్తించిన సెలక్టర్లు జాతీయ స్థాయికి ఎంపిక చేశారన్నారు. వీరు ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు తమిళనాడులోని తిరుచ్చిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున ఆడనున్నారన్నారు. పేద క్రీడాకారులను గుర్తించి చాగలమర్రికి చెందిన దాత ముల్లా షబ్బీర్ అహ్మద్ రూ. 10వేల సాయాన్ని క్రీడాకారులకు మంగళవారం అందజేశారు. జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి చాగలమర్రికి పేరు తీసుకురావాలని తెలియజేశారు.

కల్యాణ మండపానికి భూమి పూజ

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని చెన్నకేశవ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో విఘ్నేశ్వర,వేణుగోపాల స్వామి,మాధవ స్వామి ఆలయాలతో పాటు కళ్యాణ మండప నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మంగళవారం భూమి పూజ చేశారు. ముందుగా వెంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి,చెన్నకేశవ స్వామి దర్శనానంతరం మంత్రి వేద పండితులు కళ్యాణ చక్రవర్తి, జ్వాలా చక్రవర్తుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కోటియాభై లక్షలతో నిర్మించనున్న ఈ నిర్మాణాలకు భూమి పూజ మంత్రి చేశారు.అనంతరం షిరిడి సాయిబాబా ఆలయంలో బాబాను దర్శించుకునేందుకు వెళ్లిన మంత్రికి ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ, ప్రసాదములను అందజేశారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ గ్రానైట్ అండ్ స్టోన్ ఇండస్ట్రీస్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆర్థిక మంత్రి ప్రారంభించారు.ఆయా కార్యక్రమాలలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ నాగభూషణం రెడ్డి, కౌన్సిలర్స్ దస్తగిరి, చింత నాగిరెడ్డి,సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి,చంద్ర రెడ్డి, హుసేన్ రెడ్డి,పీఏలు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు,మండలస్థాయిఅధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : మండలంలోని రసాయన ఎరు వుల దుకాణాలను ఇంట ర్నల్ స్క్వాడ్స్‌లో భాగంగా నందికొట్కూరు సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ శేఖర్, మండల వ్యవసాయ అధికారి డి.విష్ణు వర్ధన్ రెడ్డి లు తనిఖీ చేశారు. ఎడిఎ విజయ్ శేఖర్ మాట్లాడుతూ ఎరువులను ఏం ఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే ఎరువులను ఈ పాస్ ద్వారా మాత్రమే క్రయవిక్రయాలు జరపాలని తెలిపారు. స్టాకు రిజిస్టర్లను, బిల్లు బుక్కులను సక్రమముగా నిర్వహించాలని, బిల్లులపై రైతుల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఫామ్ ఓ లో పొందుపరిచిన ఎరువులను మాత్రమే విక్రయించాలని తెలిపారు.

విశాలాంధ్ర - అవుకు : అవుకు మండలంలోని ఎరువుల దుకాణాలను ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు రాంమోహన్ రెడ్డి, మండల వ్యసాయా ధికారి ప్రసాద రావుతో కలిసి మంగళవారం తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏడిఏ మన గ్రోమోర్ ఎరువుల దుకాణం లోని స్టాక్ రిజిస్టర్, బిల్లులు మరియు గోడౌన్ లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని,అలాగే అవసరం అయినా ఎరువులు అన్నిటినీ అందుబాటులో ఉంచాలని సూచించారు.

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల: రసాయనిక ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తప్పవని ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామ పరిధిలోని కూడలిలో పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిబిటి ద్వారా ఎరువుల పంపిణీ జరుగుతున్నదా లేదా అన్నది పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అతిక్రమిస్తే ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పీఎం కిసాన్ కొరకు ఇంకా ఎవరైనా రైతులు ఈ కేవైసీ చేయించుకోకుంటే స్థానిక పోస్ట్ ఆఫీస్ నందు రూ 50 చెల్లించి ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, వీఏఏ లు ఉన్నారు.

పరిసరాల శుభ్రతను పాటించాలి

విశాలాంధ్ర-రుద్రవరం : ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటిం చాలని వైద్యాధి కారి శ్రావణి అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశా లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ లకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిరక్షణ దిశగా వెళ్లాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలని, అలాగే పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఈమె వెంట పలువురు వైద్య,ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

రిటైర్డ్ హైస్కూల్ ఉద్యోగి నాగన్న మృతి

విశాలాంధ్ర-వెలుగోడు : మంచి మనిషి, మృదు స్వభావి వెలుగోడు హైస్కూల్ లో సుదీర్ఘ కాలం పనిచేసిన పెద్ద నాగన్న (70) మంగళవారం ఇందిరా నగర్ లోని స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన వెలుగోడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో 1962 లో అటెండర్ గా చేరి , 30 ఏళ్ల పాటు పనిచేసి ఉపాధ్యాయులు, అధికారుల మన్ననలు పొందారు. ల్యాబ్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది 2011లో పదవీ విరమణ చేశారు. పిల్లలను తన సొంత బిడ్డల్లాగా చూసుకునే వారని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సంఘము వారి చేత ప్రశంసలు అందుకున్నారు. నాగన్న మృతి పట్ల అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థి సంఘాల నాయకులు తమ సంతాపం వెలిబుచ్చారు.

అక్రమంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను కూల్చివేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : అలీషా మసీదు స్థలంలో సర్వేనెంబర్ 311లో అక్రమంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను కూల్చివేయాలని ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్.రసూల్ కోరారు. మంగళవారం డిప్యూటీ కమిషనర్ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో బళ్లారి చౌరస్తా దగ్గర సర్వేనెంబర్ 311లో మసీదు స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తున్న కేసీ తరుణ్ రెడ్డి, కేసీ శీనివాస్‌రెడ్డిలపై చర్యలు తీసుకొని ఆ బిల్డింగ్ నిర్మాణాన్ని ఆపి వేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కుడా పర్మిషన్ ఉందని అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కుడా ఆఫీసులో ఎటువంటి అనుమతి లేకుండా కేవలం 10,000 రూపాయలు డబ్బులు కట్టి మాకు బిల్డింగ్ అప్రూవల్ వచ్చిందని సాకుగా చూపి నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికై వక్ఫ్ బోర్డు వారు నోటీసులు ఇవ్వడం జరిగింది తక్షణం నిర్మాణాన్ని ఆపాలని ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో అనేక రూపాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. దీనిపైన ఇప్పటికీ హైకోర్టులో కూడా పిటీషన్ వేశామని తెలియజేశారు. ఇన్సాఫ్ నాయకులుజి.మహేంద్ర అన్వర్ భాష,షేక్‌ఫక్రుద్దీన్,తేజ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ వెటర్నరీ సైన్స్ సర్టిఫికేట్స్ ఇచ్చే సంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బ్రాంచీలు ఏర్పాటు చేసుకుని బోగస్ డిప్లమా ఇన్ వెటర్నరీ సైన్స్ సర్టిఫికెట్లు భారీగా నిరుద్యోగులకు అమ్ముతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వృత్తి విద్యాశాఖ అధికారి జమీర్ బాషాకి మంగళశారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ నకిలీ సర్టిఫికేట్లు కొంటున్నట్టు వస్తున్న ఆరోపణలపై విచారణ చేసి నిజా నిజాలు తేల్చాలని కోరారు. ఫిబ్రవరి లో సచివాలయ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ లో అత్యధిక ఖాళీలు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ పోస్టులు 4,765 ఉంటాయని తెలియడంతో ఫిబ్రవరిలో నోటిఫికేషన్ వస్తుందని తెలియగానే బోగస్ సర్టిఫికెట్లను సృష్టించి అమ్ముతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయని వీటిపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ఈ ఉద్యోగానికి గత నోటిఫికేషన్ లో విద్య అర్హత కోర్సులు వెటర్నరీ డిప్లమా, ఎస్వీ యూనివర్సిటీ ఎంఎస్సీ డైరీ సైన్స్,బీఎస్సి డైరీ, సైన్స్ ఇంటర్మీడియట్ ఒకేషనల్ డైరీ బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారికీ అవకాశం ఉండేదన్నారు. గత నోటిఫికేషన్‌లో డిప్లమా ఇన్ వెటర్నరీ సైన్స్ ఆఫ్ భారత్ సేవక్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ జారీ చేసిన సర్టిఫికెట్లు పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ కొంత మంది నిరుద్యోగులు హై కోర్టుకు వెళ్ళగా ఆ నోటిఫికేషన్ వరకు వారిని పరిగణలోకి తీసుకోవా లని కోర్టు చెప్పింది. అయితే ఇప్పటి నోటిఫికేషన్లో అవి చెల్లుతాయని పశుసంవర్ధక శాఖ జీవో జారీ చెయ్యడం తో నిరుద్యోగులను ఆంధ్రప్రదేశ్ లో లేనంటువంటి భరత్ సేవక్ యోజన బోర్డు తరుపున కృష్ణ జిల్లా కేంద్రంగా కొన్ని లక్షల మందికి ఫేక్ సర్టిఫికెట్లను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు ఆన్లైన్‌లో చూపిస్తాము అని చెప్పి ఒరిజినల్ అని అమాయకులు అయినా నిరుద్యోగులను దోచుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో కొంతమందిని ఏజంట్లను

నియామించుకొని నిరుద్యోగుల మోసం చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ సర్టిఫికెట్ల వల్ల నిజమైన వెటర్నరీ డిప్లమా డైరీ టెక్నాలజీ,బీఎస్సి డైరీ కోర్సు చదివిన వాళ్ళు నష్టపోతారని కావున రాష్ట్ర ప్రభుత్వం భోగస్ సర్టిఫికెట్ల బోగస్ డిప్లమా ఇన్ వెటర్నరీ సైన్స్ సర్టిఫికెట్ల పైన విచారణ చేసి బోగస్ సర్టిఫికెట్లు సృష్టించి అమ్ముతున్న వారి పైన కఠినంగా చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, జిల్లాకార్యవర్గసభ్యులుమునిస్వామి,రమేష్,ఏఐఎస్ఎఫ్‌నగరఅధ్యక్షుడు వెంకటేష్ పాల్గొన్నారు.

వరి సాగులో జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వరి సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకున్నట్లైతే పురుగుల బెడద నుంచి పైరును తప్పించ వచ్చునని మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ అన్నారు.మంగళవారం పెద్దకడబూరు గ్రామ సమీపంలో మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి నాట్లు వేసేటప్పుడు కొనలు తుంచి నాటడం వలన కాండం తొలుచు పురుగు పెట్టిన గుడ్లను నాశనం చేయవచ్చునని, అలా తుంచడం వల్ల పైరుకు ఎలాంటి నష్టం జరగదని ప్రయోగం చేసి చూపించారు. సూడోమోనస్ బాక్టీరియా కలిపిన ద్రావణంలో నాటు వెయ్యకముందు అర్ధ గంట వరకు నారును ఉంచడం వలన హానికరమైన శిలీంధ్రాల నుండి పైరును కాపాడుకోవచ్చునని తెలిపాం రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులుఇందు,రైతులు పాల్గొన్నారు.

అధిక నాణ్యమైన దిగుబడి సాధించాలి

విశాలాంధ్ర-వెల్దుర్తి : తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యమైన దిగుబడిని సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్ వరలక్ష్మి అన్నారు మంగళవారం మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా ఆధ్వర్యంలో వైఎస్సార్ పొలంబడి క్షేత్ర దినోత్సవం కార్యక్రమాన్ని చెరుకులపాడు గ్రామంలో సెనగ పంట పై కార్యక్రమాన్ని చేపట్టారు. బొమ్మిరెడ్డి పల్లె వెల్దుర్తి చెరుకులపాడు గ్రామాలలో సెనగ సాగుచేసిన రైతులతో క్షేత్ర దినోత్సవం సమావేశాన్ని నిర్వహించి, రైతులకు అవగాహన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హాజరైన ప్రధాన శాస్త్రవేత్త ఆర్ ఏ ఆర్ ఎస్ నంద్యాల విజయలక్ష్మి ,ఏ డి ఎడిఆర్సి కర్నూల్ వెంకటేశ్వర్లు ,మంజునాథ్ , రమాదేవి ,కర్నూల్ డిఆర్సి వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డి ,ఏఈఓ విలసిత, రైతు భరోసా సిబ్బంది పొలంబడి రైతులు పాల్గొన్నారు.

జాతర సందర్భంగా విద్యుత్ మరమ్మత్తులు

విశాలాంధ్ర - హొళగుంద : సిద్ధేశ్వర స్వామి జాతర ఈనెల 31న జరగనుంది జాతర సందర్భంగా ప్రజలకు భక్తులకు ఎలాంటి విద్యుత్ అసౌకర్యం ఏర్పడకుండా మండల విద్యుత్‌శాఖ అధికారి ఓబులమ్మ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ మరమ్మతు చేపట్టారు.విద్యుత్ ఏఈ ఓబులమ్మ మాట్లాడుతూ నాలుగు టీములుగా విద్యుత్తు సిబ్బంది ఏర్పడి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ తీగలకు అడ్డంగా వచ్చిన చెట్లను నరికివేత విద్యుత్ తీగలను సరి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు భక్తులకు నాణ్యమైన విద్యుత్తు అందిస్తామన్నారు. విద్యుత్ మరమ్మత్తులో లైన్‌మెన్ షణ్ముఖ గౌడ,జంపన్న,సచివాలయం విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ మరమ్మత్తు పనులు జరగడం వల్ల గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది.దీనివల్ల ప్రజలు వినియోగదారులు ఇబ్బంది పడ్డారు.

విద్యుత్ వాడకంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు విద్యుత్ శాఖ ఏడి శాంతిస్వరూప్ ఆదేశాల మేరకు ఏఈ నాగేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ శాఖ శిక్షకుడు గిడ్డోజీ మాట్లాడుతూ విద్యుత్ వాడకంపై విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. షాట్ సర్క్యూట్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. తడి చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దని తెలిపారు. అనవసరంగా లైట్లను వెలిగించడం మానుకోవాలని, మోతాదు మేరకే విద్యుత్ ను వాడాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే, సొంతంగా రిపేరికి సిద్ధపడరాదని, విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగన్న, ఉపాధ్యాయ సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ ఎస్.ఈ కార్యక్రమానికి 18 ఫిర్యాదులు

విశాలాంధ్ర - కర్నూలు బళ్ళారి చౌరస్తా : ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ కార్యాలయంలో ఎస్సీ చాంబర్లో మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్సీ కార్యక్రమానికి 18ఫోన్ కాల్స్ వచ్చాయని ఎస్సీ ఎం. ఉమాపతి తెలిపారు. ఇందు ప్రధానంగా విద్యుత్ లైన్లకు సంబంధించి ఎనిమిది. విద్యుత్ స్తంభాలను సంబంధించి ,విద్యుత్తు వోల్టేజి కి సంబంధించి ఒకటి, కొత్త సర్వీసులు సంబంధించి రెండు, ఇతరములు నాలుగు,ఫోన్ కాల్స్ వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. డబ్బులతో కూడినవి మాత్రమే ఆలస్యం అవుతుందని, మిగిలినవన్నీ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో పూర్తి చేయిస్తామని ఎస్.ఈ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ తో పాటు డి.ఇ విజయభాస్కర్ పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తే సహించేది లేదు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జనవరి 24 ఆరోగ్యశ్రీ రోగుల నుండి డబ్బులు వసూలు చేసి వైద్యం చేస్తున్నారనే ఫిర్యాదులు ఏ ఒక్క ఆసుపత్రి మీద వచ్చినా సహించే ప్రసక్తే లేదని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత ఆస్పత్రుల యాజమాన్యాలను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్యశ్రీ అమలుపై సంబంధిత వైద్యాధి కారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు.అయినప్పటికీ కూడ జిల్లాలో ఉన్న 9 ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ రోగుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యా దులు రావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆస్పత్రి యాజమాన్యాల పట్ల అసహనం వ్యక్తం చేశారు.ఇలాంటి ఫిర్యాదులు రావడం వల్లఅంతిమంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అదే విధంగా డబ్బు వసూలు చేసిన 9 ఆస్పత్రుల వాళ్ళు రిఫండ్ చేసినప్పటికీ కూడ రెండు సార్లు పెనాల్టీ వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్‌ను ఆదేశించారు. ఇక మీదట అయినా ఆస్పత్రి యాజమాన్యాలు మరల ఇటువంటి ఫిర్యాదులు రాకుండా, ఆరోగ్యశ్రీ రోగులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిసిహెచ్ఎస్ రాంజీ నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ రఘు,ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు పాల్గొన్నారు.

పాదయాత్రలో నాడిచ్చిన హామీని నెరవేర్చిన సీఎం

విశాలాంధ్ర - కోడుమూరు : కోడుమూరు,క్రిష్ణగిరి మండలాల్లోని గోరంట్ల-ఎర్రగుడి గ్రామాల మధ్య హంద్రీనదిపై నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన శిలాఫలకం పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలు ఎంతో అట్టహాసంగా జరిగాయి.గ్రామ సర్పంచ్ సద్దల బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రులు,ఎమ్మెల్యేలు,కలెక్టర్ తోపాటు ఉన్నతాధికారులు తదితర ప్రజాప్రతినిధులు హాజరై భూమి పూజ,శంకుస్థాపన,బహిరంగ సభ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం ఉదయం నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిలుగా గోరంట్ల గ్రామానికి చేరుకున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, కలెక్టర్ కోటేశ్వరరావు,కోడుమూరు, పత్తికొండ,పాణ్యం ఎమ్మెల్యేలు డాక్టర్ సుధాకర్,కంగాటి శ్రీదేవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,కోడుమూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ అబ్జర్వర్ రాజగోపాల్ రెడ్డిలకు గ్రామ సర్పంచ్ సద్దల బాలకృష్ణ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొని గజ పూలమాలలు వేసి బాణసంచా పేలుస్తూ,దారి పొడువునా పూలవర్షం కురిపిస్తూ, డప్పుచప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా వారంతా గోరంట్ల లక్ష్మి మాధవస్వామి ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులోని హంద్రీనది ఒడ్డున ఏర్పాటు చేసిన నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ,శంకుస్థాపన శిలాఫలకం పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలు చేశారు. అక్కడి నుంచి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,కలెక్టర్ కోటేశ్వరరావు,కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి,జడ్పిటిసి రఘునాథరెడ్డి, ఎంపీపీ రుతమ్మ తదితరులు సభ వేదిక వద్దకు రాకుండానే వెళ్లిపోయారు.అనంతరం తేరు మండపం ఎదురుగా ఏర్పాటు చేసిన సభా వేదికపై గ్రామ ప్రజలను ఉద్దేశించి

ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్,మేయర్ బివై రామయ్య, ఎమ్మెల్యేలు కంగాటి శ్రీదేవి,డాక్టర్ జరదొడ్డి సుధాకర్,సర్పంచ్ బాలకృష్ణ తదితరులు ప్రసంగించారు. ముందుగా పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా 2017 నవంబర్ 27వ తేదీన గోరంట్ల గ్రామంలో జరిగిన బహిరంగ సభ వేదికపై నాడు ఇచ్చిన హామీ మేరకు గోరంట్ల -ఎర్రగుడి గ్రామాల మధ్య హంద్రీ నదిపై వంతెన నిర్మాణానికి రూ.24కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు.మాట తప్పని మడమ తిప్పని నేతగా ఇచ్చిన హామీ నెరవేర్చడం సీఎం జగన్ కే సాధ్యమన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, డిఈ మద్దన్న, ఎంపీడీవో చంద్రశేఖరరావు తహసిల్దార్ శేషఫణీ, క్రిష్ణగిరి ఎంపీపీ వెంకట్రామిరెడ్డి,మాధవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు రవి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధాకర్ పాదయాత్ర : గోరంట్ల - ఎర్రగుడ్డి గ్రామాల మధ్య హంద్రీ నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలను పురస్కరించుకొని ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ మండలంలోని ఆమడగుంట్ల గ్రామం వద్ద నుంచి గోరంట్ల గ్రామం వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

అందుబాటులో ఉండి సేవలు అందించండి

విశాలాంధ్ర- మద్దికెర : వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని పంచాయతీ సలహాదారుడు బి. ఆంజనేయులు అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నందు వాలంటీర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. వాలంటీర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతినెల ఇచ్చే గౌరవంతో పాటు సంవత్సరానికి ఒకసారి సేవా మిత్రా పేరుతో రూ 10,000 అదనంగా ఇస్తుందన్నారు. ప్రభుత్వం అందించే గౌరవ వేతనంతో పాటు మద్దికెర గ్రామ పంచాయతీ తరపున ప్రజలకు సేవలు అందించేందుకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ప్రోత్సాహక బహుమతిగా రూ.5 వేల రూపాయలు సర్పంచ్ అందిస్తున్నారని వాలంటీర్లు వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, సచివాలయం కార్యదర్శులు అనూష, కరుణా,రాధా వైసీపీ నాయకులుముష్టూరురామాంజనేయులు పాల్గొన్నారు.

వలసలు వెళ్లొద్దు - పనులు కల్పిస్తాం

విశాలాంధ్ర-ఆస్పరి : స్థానికంగా పనులు కల్పిస్తామని వలస వెళ్లవద్దని పత్తికొండ ఆర్డీవో మోహన్ దాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ జనార్ధన స్వామి దేవాలయం ఆవరణంలో ఉపాధి హామీ పథకం కూలీలు, ప్రజలు, వ్యవసాయ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జిల్లా మంత్రి సహకారంతో కూలీలకు సరిపడా పనులను కల్పిస్తామన్నారు. వలసల వలన విద్యార్థుల చదువులు, వృద్ధుల ఆలనా పాలన కష్టమవుతుందన్నారు. కూలీలకు బతకడానికి అవసరం మేరకు పనులను గుర్తించి కూలి పడే విధంగా కృషి చేస్తామన్నారు. ఉపాధి కూలీలు మధు రెడ్డి, సిద్దు, చాపల మానంది, రంగనాథ్ లు మాట్లాడుతూ ఉపాధి పనులు చేసి 8 వారాలు గడిచిన వేతనాలు రావడం లేదని, వారం రోజులు పనులు చేస్తే ఒక రోజు వేతనం రావడం లేదని, పనులు దగ్గర సౌకర్యాలు కల్పించడం లేదని, పాత పద్ధతిలోనే ఉపాధి పనులను కొనసాగించాలని, వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకం పనులను అనుసంధానం చేయాలని, పని దినాలను పెంచి, 500 రూపాయలు రోజు వేతనం ఇవ్వాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మీ యొక్క సమస్యలపై నివేదికలను తయారుచేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని ఆర్డీవో తెలిపారు. జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, వైసీపీ నాయకులు ప్రకాష్, ఎంపీడీవో మల్లేశ్వరి, ఆర్.ఐ భీమేష్, ఏపీవో కృష్ణమోహన్, మేజర్ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారి రామాంజనేయులు, వీఆర్వో హరి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వాలి

విశాలాంధ్ర-కర్నూలు : టిడిపి జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయ వంతం అవ్వాలంటూ తెలుగు యువత ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కర్నూలు నగరంలోని బుధవారపేట కనకదుర్గమ్మ ఆలయంలో చేసిన ఈ పూజల్లో కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి టిజి భరత్ పాల్గొన్నారు. ఆలయంలో పూజలు చేశారు. అనంతరం 101 టెంకాయలు కొట్టారు.టిజి భరత్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర చేపట్టడం మామూలు విషయం కాదన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం వచ్చాక వాటిని పరిష్కరిం చేందుకు లోకేష్ చేపట్టిన ఈ యాత్ర సక్సెస్ అవ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని కోరుతున్నట్లు చెప్పారు. దేశంలో ఇంత భారీ పాద యాత్ర ఎవ్వరూ చేయలేదన్నారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, కర్నూలుపార్లమెంటుఅధ్యక్షులుఅబ్బాస్, మహిళా నాయకులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - చిప్పగిరి : తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తే వైయస్సార్సీపి నాయకులకు భయమేల అంటూ ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గం పరిధిలోని మనేకుర్తి గ్రామం నందు శక్తి దేవమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట, దేవాలయ ప్రారంభోత్సవ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు

నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ హాజరయ్యారు. అమ్మ ఒక ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిమనే కుర్తిరాజశేఖర్,రాష్ట్రరైతుసంఘం కార్యదర్శి ఆలూరు నారాయణరెడ్డి, కర్నూలు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు సోమశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -గూడూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను అడ్డుకుంటే సహించేది లేదని టిడిపి పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ కురుకుంద రామాంజనేయులు తెలిపారు. గూడూరు పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మాజీ వైస్ చైర్మన్ కురుకుంద రామాంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ ప్రజల్లోకి వెళ్లి వైసిపి రాక్షస పాలనపై చేపట్టిన పాదయాత్రను చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం అడ్డుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేష్, బుడ్డంగలి, షేక్షావలి నాయకులు కె.నాగలాపురం సురేష్ మహేశ్వర్ రెడ్డి సత్య రెడ్డి దాన మన్న పెంచికల పాడు కృష్ణ పౌలు ,స్థానిక నేతలు కార్య కర్తలు పాల్గొన్నారు.

మఠం స్వామీజీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - మంత్రాలయం : మఠం స్వామిజీపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని ఆర్డీఓను కలసి వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ మంత్రాలయం మండల పరిధిలో సర్వే నెంబర్ -1 లో మాంచాలమ్మ గుడి దగ్గరలో పేద ప్రజలు చాలా రోజుల నుంచి ప్రభుత్వ స్థలంలో షాపులు పెట్టుకొని బతుకు తెరువు సాగిస్తున్నారు కానీ ఇప్పుడున్న మంత్రాలయం మఠం లో ఉన్న స్వామీజీ చిన్న వ్యాపారస్తులను ఇబ్బందులు పెడుతూ షాపులపై ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తూ ఎక్కువ డబ్బులు ఇవ్వలేనీ పక్షంలో అక్కడ పెట్టుకున్న షాపులను ఖాళీ చేయాలని ప్రజలను ఇబ్బంది పెట్టడం జరుగుతుందన్నారు. ఒక ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు స్వామీజీ పెత్తనం ఏమిటని వారు ప్రశ్నించారు.ప్రభుత్వ స్థలం గురించి ప్రభుత్వ అధికారి అడుగుతారు అలాకాకున్నట్ల ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి మంత్రాలయం పరిధిలో మఠం స్వామీజీకి ఏమీ హక్కు ఉందని షాపులపై అధిక రేట్లు వేస్తూ చిన్నవ్యాపారస్తులను ఇబ్బంది పెట్టడం చాలా సిగ్గుచేటన్నారు. ఆ షాపులపై సర్వే చేసి చిన్న వ్యాపారస్తులకు దక్కే విధంగా చూడాలని ఆర్డీఓను కోరామన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం సీపీఐ మండల కార్యదర్శిలక్ష్మణ్‌నాయక్, పెద్దకడబూర్ మండల కార్యదర్శి వీరేష్, ఏఐటీయూసీ నాయకులు రాజు, నారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలు ఉన్నత చదువులు చదవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విద్యార్థినీలు మలబార్‌గోల్డ్ అండ్ డైమాండ్స్ లాంటి వారి సహకారంలో మంచి చదువులు చదువుకోవాలని కలెక్టర్ సతీమణి స్వర్ణకుమారి అన్నారు. మంగళవారం సునయనా ఆడిటోరియంలో మలబార్‌గోల్డ్ అండ్ డైమాండ్స్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపా ఉమెన్స్ కమీషన్ రాయలసీమ ఇన్‌చార్జి రుక్వియాబీ,ఐసీడీఎస్ పీడీ కెఎల్ఆర్‌కె కుమారి, స్టోర్ హెడ్ ఫయాజ్, అసిస్టెండ్ హెడ్ సమీర్, మార్కెటింగ్ మేనేజర్ నూరుల్లా, సుధాకర్, మన్సూర్ ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు ప్రతిభ కనపరచిన వారిగుర్తించి దరఖాస్తు చేసుకున్న 336 మందిని ఎంపిక చేసి వారికి 30లక్షల రూపాయలు చెక్కులు అందచేశారు.రాబోయో రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 5500 మంది పేద విద్యార్థినీలను ఎంపిక చేసి వారు చదువు కునేందుకు 5వేల నుండి 8వేల రూపాయలు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.

శనగ పంటలో పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-సి.బెళగల్ : మండలపరిధిలోని చింతమాను పల్లె గ్రామం రైతు భరోసా కేంద్రం పరిధిలో మంగళవారం శనిగ పంటలో పంట కోత ప్రయోగానికి మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ గారు పర్యవేక్షణ అధికారిగా హాజరై శనిగ పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఐదు ఇంటూ ఐదు కొలతల ప్రమాణంలో మూడు కేజీల 190 గ్రాముల విత్తనం వచ్చిందని అలా రావడం వలన దాదాపు రైతుకు ఆరు క్వింటాళ్ల శనగ పంటదిగుబడి వస్తుందని ఆయన తెలియజేశారు. అనంతరం బూరాందొడ్డి గ్రామంలో కొత్ర పంట నమోదు ప్రక్రియలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడుతూ రబీ సీజన్లో ఇంకా ఈక్రాపు పంట నమోదు చేయించుకొనని వారు రైతులు ఎవరైనా ఉంటే మీ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదును త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో తోపాటు వ్యవసాయ సిబ్బంది ప్రవీణ్, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతులు శివయ్య పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్స్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-కర్నూల్ సిటీ : కర్ణాటకలోని ధార్వాడ్ యూనివర్సిటీలో యూనివర్సిటీలో జరిగిన 26వ నేషనల్ యూత్ ఫెస్టివల్ లో కర్నూల్ సెయింట్ జోసెఫ్ విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.శాంత తెలిపారు. కల్చరల్ యాక్టివిటీ విభాగం నృత్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన బిబిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి భరత్ కుమార్ ను మంగళవారం ఆమె అభినంది ంచారు. రాయలసీమ యూనివర్సిటీ తరఫున తమ విద్యార్థి పాల్గొని ప్రతిభ చూపడం గర్వంగా ఉందని ఆమె తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వెంకటేశ్వర్లు, మల్లికార్జున, స్వాతి కళ్యాణి,డాక్టర్‌సివిసత్యనారాయణ అభినందించిన వారిలో ఉన్నారు.